ప్రజాశక్తి
మంగళవారం 9 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



స్థానిక సమస్యలు పరిష్కరించాలి : డివైఎఫ్ఐ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :54వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో పారిశుద్ధ్య డ్రెయినేజీ దోమల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డివైఎఫ్ఐ భగత్ సింగ్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో 54/4 సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. సోమవారం డివైఎఫ్ఐ భగత్ సింగ్ కాలనీ కార్యదర్శి బి శ్రీహరి ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శిని కలిసి స్థానిక సమస్యలను వివరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. డివైఎఫ్ఐ నాయకులు మీడియాతో మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ నందు జనాభా ప్రాతి పదికన పారిశుద్ధ్య కార్మికులను నియమించి పారిశుద్ధ్యం డ్రైనేజీని మెరుగుపరచాలని అని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు దోమల సమస్య తీవ్రంగా ఉన్నదని, దోమల నివారణ చర్యల్లో భాగంగా అన్ని ప్రాంతాల్లో పిచికారి చేయాలని సూచించారు. డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, పి. అనిల్ కుమార్, సుబ్బారావు, ఐ వంశీ , మదన్, షేక్ మస్తాన్, షేక్ మా భాష, నాని పాల్గొన్నారు

రొట్టెల పండుగ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ విదేశాల నుంచి భక్తులు వచ్చే బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగ కు అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం లో రొట్టెల పండుగ ఏర్పాట్లపై నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ తో కలసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న షాహాదత్ తో ప్రారంభమయ్యే రొట్టెల పండుగ 21 తో ముగుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 15 లక్షల పైగా భక్తులు హాజరయ్యే ఈ పండుగకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా దర్గా పరిసర ప్రాంతాలు, ఘాట్లలో, పార్కింగ్ ప్రదేశాల్లో శానిటేషన్ కు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా బ్యారికేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖలకు కేటాయించిన పనులు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పండుగకు వచ్చే భక్తులకు నిరంతర మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పండుగ రోజుల్లో నెల్లూరు నగరంలో ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన సందర్భాల్లో ఇతర జిల్లాల నుండి పోలీసులను రప్పించి, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలను సులువుగా గుర్తించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నెల్లూరు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ ల నుండి దర్గా చెరువుకు వచ్చేందుకు తగిన బస్ సర్వీసులను ఏర్పాటు చేయవలసిందిగా ఆర్ టి సి అధికారులను ఆదేశించారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులు జిల్లాలోని ప్రసిద్ధ కసుమూరు, ఎఎస్ పేట దర్గాలను సందర్శించే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో శానిటేషన్, ట్రాఫిక్ సౌకర్యం కల్పించాలన్నారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పరిశుభ్ర వాతావరణం లో స్నానాలు చేసేందుకు, దర్గాను దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎ ఎస్ పి సౌజన్య, ఇన్‌ఛార్జి డిఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

విద్యార్థుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-నెల్లూరు :నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ నగరంలో కనీసం ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఒక గుర్తింపు పేరుతో నాలుగు బ్రాంచ్ లు పెట్టి నడుస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలి బుక్స్ పేరుతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు కె. నవీన్.. ఎస్‌కె. అన్వర్ భాష..ఆశీర్వాదం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ .ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని చెప్పారు. జిల్లాలో ప్రధానంగా గ్రామీణ, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం 260 అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లాపరిషత్ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సి పి ఓ ఎస్.రాజు డిపిఓ సుస్మిత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెం చలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ ఉన్నారు.

78 ఫిర్యాదులు స్వీకరణ

నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరైన బాధితుల నుంచి 78 ఫిర్యాదులు స్వీకరించామని పోలీసు శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ చేయాలి : ఆవాజ్

మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :మహమ్మద్ అని ఇంటి పేరు ఉండే మైనార్టీలను బిసి-ఇ వర్గానికి చెందిన వారిగా గుర్తిస్తూ కుల ధ్రువీకరణ పత్రాలు అందజ ేయాలని, మైనారిటీ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అధికారులకు జిల్లా ఆవాజ్ కమిటీ వినతిపత్రం అందజేసింది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా మైనార్టీలకు చెందిన ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ జడ్‌పి సిఇఒ, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒలకు వినతి పత్రం అందజేశారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ మహమ్మద్ అని ఉంటే ఉన్నత వర్గం వారని వారికి ఓసి మాత్రమే వర్తిస్తుందని విఆర్‌ఒలు, తహశీల్దార్లు బిసి-ఇ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. మహమ్మద్ అంటే ప్రవక్త మీద అభిమానంతో మాత్రమే ఇంటి పేరునుగా చాలామంది పెట్టుకుంటారని అంతమాత్రాన వారందరూ కూడా ఉన్నత, ధనిక వర్గం కాదనే విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించాలన్నారు. అక్కచెరువుపాడు వద్ద నిర్మిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల నిర్మాణం నత్తనడకన సాగుతుందని దాన్ని కూడా వీలైనంత తొందరగా పూర్తి చేసి ఆటో నగర్ లో ఉన్న గురుకుల పాఠశాలను అక్కచెరువుపాడు మార్చాలన్నారు. ఆవాజ్ జిల్లా కోశాధికారి షేక్ చాన్ బాషా, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ అన్సర్, షేక్ చాన్ బాషా, షేక్ అజీజ్, కోవూరు పట్టణ కార్యదర్శి షేక్ హుమయూన్ సర్టిఫికెట్ బాధితులు మహమ్మద్ షకీలా, ఇషాక్ ఉన్నారు.

కాకాణి వ్యాఖ్యలు విడ్డూరం : సోమిరెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు :ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్నారని, అందులో భాగంగానే ఒక అడుగు తగ్గి తెలంగాణ సిఎంతో సమావేశానికి హాజరై రెండు రాష్ట్రాల ప్రయోజనాల గురించి చర్చలు నిర్వహిస్తే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిచ్చిపిచ్చిగా మట్లాడటం విడ్డూరంగా ఉందని సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హితువు పలికారు. సోమవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుమల దేవస్థానంలో వాటా కోరారు, ఓడరేవుల్లో భాగం అడిగారు, సముద్ర తీరంలో వాటా కావాలన్నారు..అని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని, ఇరు రాష్ట్రాల సిఎంలు నిర్వహించిన సమావేశం మందిరంలో ఉన్న టేబుల్ కింద కూర్చొని విన్నాడా అని ఎద్దేవా చేశారు. గడిచిన ఐదేళ్లలో ఓ సీఎం ప్యాలెస్ కు, మరో సీఎం ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారన్నారు. సీనియర్ నాయకుడైన చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి నెల గడవక ముందే రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్నారన్నారు.

విద్యుత్ సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ భవన్ లో సోమవారం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సి.జి.ఆర్.ఎఫ్. తిరుపతి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్ పర్సన్, సభ్యులు, నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ అధికారులు పాల్గొన్నారు. వారను మాట్లాడుతూ ఈ అదాలత్‌లో 5 ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధు, కిరణ్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్స్ లక్ష్మీ బాయ్, విజయ్,లక్ష్మీనారాయణ, సుధాకర్,చిన్నయ్య,దామోదర్,విజయ, సుకుమార్,ప్రసాద్,గోపి,నస్రుల్ల, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.ప్రణీత అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ శ్రీలత ,సుబ్బారావు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ రాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరికి సోమవారం వినతిపత్రం అందజేశారు. సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా సబ్ కలెక్టర్‌కి సమస్యలు వివరించారు. కందుకూరు పట్టణంలో మౌలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. మంచినీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పత్యేక కషి చేయాలని కోరారు. వాతావరణ మార్పులు, వర్షాల వల్ల దోమల బెడద, జ్వరాలు, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. వీటి మీద ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపాలిటీ పారిశుధ్య విభాగం ఇంజినీరింగ్ సెక్షన్‌లో కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మర్ స్టోరేజీ వాటర్ ట్యాంకులు పైప్లైన్ల వద్ద లీకేజీలు లేకుండా చూడాన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో లింబిని వనం ,సుందరయ్య నగర్, గిరిజన సంఘం పైప్ లైన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలన్నారు. పట్టణంలో జి ప్లస్ త్రీ ఇల్ల వద్ద పారిశుద్ధ్యం ,వీధిలైట్లు మంచినీటి సరఫరా జరుగుతుందా లేదా పరివేక్షణ చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఎ గౌస్,నాయకులు ఎస్ పవన్ కుమార్, ఎం పద్మ, ఎం ప్రసాద్, డి ఎం రాయుడు ఉన్నారు.

'ఉపాధి' పనులు ప్రారంభించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను అన్ని గ్రామాలలో వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమ వారం వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు స్థానిక ఎంపీడీఓ బాలాజీని కలసి వినతి పత్రం అం దజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ కారణాలతో గ్రామాలలో ఉపాధి పనులు ఆపవద్దని తెలి పారు. ఇప్పటి వరకు చేసిన ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాల్తిరెడ్డి రమణమ్మ, సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, గ్రామ శాఖ కార్యదర్శి బండిశౌరి, ఇనమాల కొండయ్య పాల్గొన్నారు.

ముత్తుకూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాధయ్య మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రెండు నెలలుగా ఆగిపోయిన బకాయిలను చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ ల పై జరుగుతున్న రాజకీయ వేధింపులను ఆపాలని, 200 వందల రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం 300 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు, నక్క శ్యామ్ ప్రసాద్, మన్నే పద్మమ్మ, పుల్లయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అధ్యక్షులుగా నరసింహం

నూతన కమిటీ సభ్యులు వీరే

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణం పెద్ద బజారులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నూతన అధ్యక్షులుగా కందుకూరు నగర ఆర్యవైశ్యల ఆధ్వర్యంలో కోటా నరసింహంను ఎన్నుకున్నారు. గత 18 ఏళ్ల నుంచి ఆలయ అధ్యక్షులుగా కొత్త వెంకటేశ్వర్లు అమ్మవారికి సేవలందిం చారు. నూతనంగా ఎన్నికైన కోటా నరసింహంకు నగర ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు. వాసవి క్లబ్‌లో ఆర్యవైశ్య సంఘాల్లో, రెడ్ క్రాస్‌లో కోట వెంకట నరసింహం అనేక బాధ్యతలు నిర్వహించారు. అధ్యక్షులు కోటా నరసింహం మాట్లాడుతూ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అధ్యక్షులుగా తనని ఎన్నుకున్న నగర ఆర్యవైశ్యులకి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

నిబంధనలు పాటించని రెస్టారెంట్లపై కొరడా..

అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్ మూసివేతకు నోటీసులు

తనిఖీ చేస్తున్న ఆరోగ్య శాఖాధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజారోగ్య పరిరక్షణకు నెల్లూరు నగర పాలక సంస్థ నిర్దేశించిన ప్రమాణాలను పాటించని రెస్టారెంట్లు, ఇతర ఆహార ఉత్పత్తుల విక్రయ కేంద్రాలపై ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ కొరడా ఝుళిపిస్తున్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్,ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం స్థానిక మాగుంట లే అవుట్ లోని అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్‌లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్ నిర్వహణకు కార్పొరేషన్ నుంచి ఏలాంటి అధికారిక అనుమతులు పొందలేదని, ఎన్.ఓ.సి, ట్రేడ్ లైసెన్సులను పొందకుండానే గత కొంత కాలం నుంచి రెస్టారెంట్ కొనసాగిస్తున్నట్లుగా తనిఖీల్లో గుర్తించారు. రెస్టారెంట్ వంటశాల ఫ్రీజర్ లో ప్రతిరోజూ మిగిలిపోయిన ఆహార వంటకాలను నిల్వ ఉంచడంతో పాటు కుళ్లిపోయిన స్థితిలో ఉన్న చికెన్, చేప, మటన్, ఇతర మాంసపు పదార్థాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేశారు. కిచెన్ ప్రాంగణంలో ఎలుకలు, పంది కొక్కులు తిరుగాడుతూ వాటి వ్యర్థాలు సైతం ఆహార పదార్థాల్లో కలిసేం తగా ఉన్న ప్రమాదకరమైన పరిస్థితులను వారు గుర్తించి నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెస్టారెంట్ మరుగుదొడ్లలో అపరిశుభ్రమైన నిర్వహణ, డైనింగ్ హాల్ లో పాటించాల్సిన ప్రమాణాలలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న అమరావతి ఫ్యామిలీ రెస్టారెంట్ మూసివేతకు నోటీసులు జారీ చేసిన రూ.50 వేల రూపాయలు జరిమానా విధించారు. మూడ్రోజుల్లోగా లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని, వివరణ సంతృప్తికరంగా లేకపోతే రెస్టారెంటును శాశ్వతంగా మూసి వేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలో ప్రత్యేక బృందాలతో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తూనే ఉంటామని, నిబంధనలు పాటించని వ్యాపార వాణిజ్య సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ప్రకాశం' ఎన్‌సిసి క్యాడెట్ల విజయకేతనం



ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ఎన్‌సిసి విద్యార్థులు మరోసారి సర్టిఫికెట్ల సాధనలో విజయకేతనం ఎగురవేశారని కాలేజీ ఎన్.సి.సి నిర్వాహకుడు యస్.ఎన్. మిరావలి సోమవారం తెలిపారు. 34 ఆంధ్రబెటాలియన్ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షలకు 25 మంది ప్రకాశం ఎన్.సి.సి కాడెట్లు హాజరుయ్యారన్నారు. అందులో అందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎన్.సి.సి ఆఫీసర్లు హిమామ్, సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో జరిగిన ఈ పరీక్షల్లో 19 మంది కాడెట్లు 'ఎ ' గ్రేడ్ తో, 6 గురు బీ తో 100 శాతం పాసయ్యారని కారస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు. అకడమిక్ ఫలితాలు, క్రీడలు, సాంస్కృతిక పోటీలు, పిపిటి. పోస్టర్ ప్రెజెంటేషన్ లాంటి పోటీలలో రాష్ట్ర నలుమూలలా ప్రకాశం విద్యార్థులు అగ్రభాగాన నిలు స్తున్న విషయం జగమెరిగిన సత్యంగా టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ అభివర్ణించారు.

ప్లేసిమెంట్స్ భరోసా :- టెక్నికల్ డైరెక్టరుగా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత రెండు బ్యాచ్ ల విద్యార్థులు ఫైనలియర్ పూర్తి చేసుకున్నారని, అందులో 90 శాతం పైగా ఉద్యోగ పత్రాలతో వెళ్ళారని డా. విజయ్ పేర్కొన్నారు. 3వ సంవత్సరం నుంచే క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ (సిఆర్‌టి) ప్రముఖ సంస్థలతో నిర్వహించడమే ప్లేసెమెంట్స్ విజయ రహస్యమన్నారు. 10 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనా వారి సంఖ్య రెండంకెల్లో ఉంటుందన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కంచర్ల రామయ్య

'పోర్టు'ను సందర్శించిన బంగ్లాదేశ్ బృందం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అదాని కృష్ణపట్నం పోర్టును బంగ్లా దేశ్ ప్రతినిధి బృందం సోమవారం సందర్శించింది. భారత్-బంగ్లాదేశ్ దేశాల మధ్య సన్నిహిత సముద్ర సహకారం, అంతేకాకుండా ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం అవకాశాల అన్వేషణ, అలాగే తీరప్రాంత షిప్పింగ్ ఒప్పందంలో భాగంగా 13 మంది సభ్యులతో కూడిన బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం అదాని కృష్ణపట్నం పోర్టును సందర్శించింది. పరస్పర సముద్ర వాణిజ్యాన్ని పెంపొందిం చడానికి, సున్నితమైన మరింత సమర్థవంతమైన నావిగేషన్‌కు భరోసా ఇవ్వడానికి ఈ ఒప్పందం నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఆదాని కృష్ణపట్నం పోర్టును సందర్శించిన వారిలో బంగ్లాదేశ్ ప్రతినిధి బృందంతో పాటు భారత ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు, భారత అంతర్గత జల మార్గాల అథారిటీ (ఐడబ్ల్యూఎఐ) నౌకాశ్రయాలు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వశాఖ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ ప్రతినిధులున్నారు. బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం కృష్ణపట్నం ఓడరేవు సాంకేతిక కార్యకలాపా లు, వాణిజ్య అవకాశాలు, సమగ్ర మౌలిక సదుపాయాలపై వివరణాత్మక ప్రదర్శనలను స్వీకరించింది. ఆదాని కృష్ణప ట్నం పోర్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, హెడ్ హెచ్‌ఆర్ అడ్మిన్ గణేష్ శర్మ, హెడ్ కార్పొరేట్ అఫైర్స్ కెఎం రామ్, ఎజిఎం ఆపరేషన్స్ విజయ్ మజ్జి, హెడ్ సెక్యూరిటీ వెంకటేష్ భాస్కర్, హెడ్ మెరైన్ రజత్ గార్గ్, ఎజిఎం సతీష్, సీనియర్ మేనేజర్ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 10న అంగన్‌వాడీల కోర్కెల దినంలో సమస్యలు పరిష్కారం కోరుతూ మండల కేంద్రాల వద్ద కార్యక్రమం నిర్వహిం చనున్నారు. ఈ మేరకు కందుకూరు ఐసిడిఎస్ అధికారికి సోమవారం యూని యన్ నాయకులు వినతి పత్రం అంద జేశారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాల న్నారు. బడ్జెట్ కేటాయించాలన్నారు. అంగన్ వాడీలను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రా డ్యూటీ అమలు చేయాలి, ఐ ఎల్ సి సిఫార్సు ప్రకారం కనీస వేతనం 26, 000 పెన్షన్ పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలనే తదితర డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయ కులు రామతున్నిసా, కేశవ కుమారి, పద్మ ,జరీనా ,అనురాధ, యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎ గౌస్ పాల్గొన్నారు.

'వైఎస్‌ఆర్'కు ఘన నివాళి

నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పనిచేసిన సమయంలో గొప్ప పరిపాలన సంస్కరణలు అమలు చేశారని, ప్రస్తుతం అమలవుతున్న ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, త్రాగుసాగు నీటి ప్రాజెక్టులకు జలయజ్ఞం లాంటి పథకాలు ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణల్లోనివే అని వైసిపి జిల్లా అధ్యక్షులు ,ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు. తొలుత వైసిపి జిల్లా కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి.. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ అభ్యర్థి ఖలీల్ అహ్మద్, వైసీపీ, నాయకులు, వందల మంది కార్యకర్తలు అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తోటపల్లిగూడూరు : జనంలో నుంచి వచ్చిన మాస్ లీడర్ మాజీ ముఖ్యమం త్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండలంలో సోమవారం వైఎస్‌ఆర్ 75వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వైసిపి నాయకులు ఉప్పల శంకరయ్య గౌడ్, జెడ్‌పిటిసి శేషమ్మ, తలమంచి సురేంద్ర బాబు, ఇసనాక రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైఎస్‌ఆర్ జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకొన్న గొప్ప నాయకులని కొనియాడారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని మండల కేంద్రమైన లింగసముద్రం వైసిపి కార్యాలయంలో, పెద్దపవని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రెండు చోట్ల కేక్ ను ఏర్పాటు చేసి కట్ చేశారు. వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పెద్దపవనిలో గ్రామ సర్పంచ్ మరియమ్మ, వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి అంక గోపాలపురం సుండి వలేటివారిపాలెం అమ్మ పాలెం అత్తంటివారిపాలెం తదితర గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని వైయస్సార్ విగ్రహాలకు వైఎస్‌ఆర్ చిత్రపటాలకు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకున్నారు. మండల వైసిపి అధ్యక్షులు పరిటాల వీరాస్వామి నాయకులు కాకు వెంకటస్వామి హనుమంతరావు చింతలపూడి రవీంద్ర, సతీష్ చౌడబోయిన యానాది ఓబులు కొండయ్య దేగ వెంకటేశ్వర్లు గోపి పరిటాల సింగయ్య ఇరపని అంజయ్య పాల్గొన్నారు.

లింగసముద్రం మండలం, పెద్దపవనిలో..

ఉలవపాడు: వైఎస్‌ఆర్ 75వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఉలవపాడులో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారీ కేకును కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సిహెచ్ సి సెంటర్ లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచి మానికల నాగలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, మండల జెఎసి కన్వీనర్ వెలిచర్ల ధనకోటి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, హెచ్ డి సి సభ్యులు అమ్మన బ్రోలు బ్రహ్మయ్య,మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి కష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ వెలిచర్ల చంద్రశేఖర్, జిల్లా బీసీ బి సెల్ సెక్రెటరీ జమ్మా మాధవ, జిల్లా ఐటీ వింగ్ సెక్రటరీ కోటు కోటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రాధా మాధవి, వేమూరు వెంకటేశ్వర్లు ఉన్నారు.

వలేటివారిపాలెంలో..

భూములు కోల్పోయిన వారి జాబితా చూపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నేషనల్ హైవే రోడ్డులో భూములు ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారి జాబితాను ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని తహశీల్దార్కు సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్భాషా వినతిపత్రం అందజేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే రోడ్డులో భూములు ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారి లిస్టును ప్రభుత్వ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని అలాగే ఉదయగిరి పట్టణంలో కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రతిరోజు చెత్త బండ్లు తిరిగేలా చర్యలు తీసుకోనీ చెత్త కుండీలు ఏర్పాటు చేయాలన్నారు. శివాలయం మహబూబ్ సుభాని దర్గా ఈ రెండు పవిత్ర ప్రాంతాలలో మురుకునీరు రోడ్లపై ప్రవహిస్తుందని అట్లు శివాలయంకు ఇట్లు దర్గాకు వెళ్లాల్సి పాదాచార్యులు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ సమస్యలు అన్నిటినీ నూతన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యంగా పట్టణంలో అంతర్గత రోడ్లు సైడ్ కాలవలు మంచినీటి కొరతపై శాసనసభ్యులు కాకర సురేష్ దృష్టి సాధించాలని ఆయన కోరారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మర్రిపాడు గ్రామ సర్పంచ్ బీబీజాన్ దాతృత్వంతో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఒ-2 ధనలక్ష్మి మాట్లాడుతూ అన్ని దానాలలోకి విద్యాదానం చాలా గొప్పదని, విద్యకు ఖర్చు చేసిన ధనం ఎప్పటికీ వృథా కాదని, దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్, నాయబ్రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయుడు పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సబ్స్టేషన్లో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : సంగం విద్యుత్ సబ్ స్టేషన్ను బుచ్చిరెడ్డిపాలెం విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాసులు సందర్శించారు. ఎఇ శ్రీనివాసులు రెడ్డి, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. వినియోగదారులు యాప్ ద్వారానే విద్యుత్ బిల్లులు చెల్లించేలా అవగాహన కల్పించాలని వారికి సూచించారు. అనంతరం విద్యుత్ బిల్లులు చెల్లించే క్యూఆర్ కోడ్ స్కానర్ పోస్టర్ను ఓ దుకాణం వద్ద అంటించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఫోన్పే, గూగుల్ పే యాప్ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు అవకాశం ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు కరెంట్ బిల్లులను విద్యుత్ శాఖ ఎపిఎస్పిడిసిఎల్ యాప్ ద్వారానే చెల్లించాలన్నారు. క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

కంపచెట్లు తొలగించండి సారూ..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలోని నివాసాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో ముళ్లపొదలు ఏపుగా పెరిగి విషసర్పాల పొదలుగా మారాయని ఇళ్లలోకి వస్తున్నాయని ఎప్పుడు ఎవరికి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు చెందుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఆత్మకూరు పురపాలక సంఘం 6వ వార్డు పరిధిలోని ల్యాండ్ అక్విజేషన్ ఆఫీస్కు ఎదురుగా ఉన్న ప్రయివేటు వ్యక్తుల ఖాళీ స్థలం ముళ్లపొదలతో అడవిని తలపిస్తోంది. సుమారు 250 అంకణాలు కల ఈ స్థలంలో కంప కర్ర చెట్లు విపరీతంగా పెరిగి పాములకు నిలయమై ఉంది. ఈ మధ్యకాలంలో రాత్రి సమయాలలో పాములు చుట్టుపక్కల ఇళ్లల్లోకి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ విషయాన్ని గత మూడు నెలల క్రితం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదనీ తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత బాధపడి ప్రయోజనం లేదనీ, నాగుపాములు కట్లపాములు తదితర విషపూరితమైన పాములు ఇక్కడ ఉన్నాయనీ ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. ఈ ప్రదేశాన్ని శుభ్రం చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మున్సిపల్ అధికారులను వారు కోరారు.

సచివాలయంలో ఫొటోలు ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో జనతా పేట సచివాలయానికి సంబంధించిన 29వ వార్డు, 31వ వార్డుల్లో కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశానుసారం 31వ వార్డు టిడిపి ఇన్ఛార్జి మంచాల ప్రసాదు, జనసేన ఇన్ఛార్జి సమ్మను వెంకటసుబ్బయ్య, 29వ వార్డు టిడిపి నాయకులు సురే మదన్మోహన్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్ఛార్జి జానీల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చిత్రపటాలను సచివాలయంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన కావలి టౌన్ అధ్యక్షులు పొబ్బా సాయి, 31వ వార్డు టిడిపి మాజీ ఇన్ఛార్జి దామా మాల్యాద్రి, నాయకులు గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు, బొట్లగుంట హరిబాబు, పాలడుగు వెంకటేశ్వరరావు, గుంటుపల్లి కిష్టయ్య, ఆశ రామ్మోహన్రావు, హరి, మద్దసాని మల్లికార్జున, వర్దినేని భాస్కర్, చల్ల వెంకటేశ్వర్లు, దశరథ రామయ్య, కాండ్ర భాస్కర్, శోభన్ బాబు, పులివర్తి రవీంద్ర, గుర్రం సుధాకర్, వెంగయ్య, శివ, వర్తినేని మాల్యాద్రి, శంతన్, కృష్ణారావు, మోడీ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జి.కొండారెడ్డిపల్లి సచివాలయంలో వైసిపి దేవనబోయిన మధు, మాజీ సర్పంచ్ కుమ్మిత రమణారెడ్డి, నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చిత్రపటాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దుగ్గిపోయిన రమణయ్య, కుమ్మిత నాగూర్ రెడ్డి, కుమ్మిత కొండయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే విరువూరు గ్రామంలోని మారుతినగర్లో అద్దె భవనంలో ఉన్న సచివాలయాన్ని ప్రజల సౌకర్యార్థం గ్రామంలోని అద్దె భవనానికి ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు మాలెం హజరత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మార్చారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలో మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆఫీస్, ఎంపిడిఒ ఆఫీస్ పలు శాఖల ఆఫీస్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ఫొటోలను పలు శాఖల కార్యాలయాల్లో అమర్చారు. తహశీల్దార్, ఎ.ఆర్ కిషోర్కు, ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు అందజేశారు. కార్యక్రమంలో ఉపా మాల్యాద్రి, కాకు మహేష్, జిల్లా అంకిరెడ్డి, పూసాల వెంగయ్య నాయుడు శ్రీనివాసులు, స్వర్ణ కొండయ్య కొండల నాయుడు, మాధవ నరేంద్ర, పీమల తాతయ్య, బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి : జలదంకిలో 10 తేదిన నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నూతన శాఖ ప్రారంభోత్సవం జరుగనుందని ఏజిఎం జి.మధుసూదన్ రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్, కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఎజిఎం శ్రీనివాసరెడ్డి, కావలి బ్రాంచ్ మేనేజర్ సందీప్, జలదంకి బ్రాంచ్ మేనేజర్ నాగ గాయత్రి పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే శాఖా పరమైన చర్యలు తప్పవని జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి జె.అంజయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక స్టేట్ బ్యాంకు నుండి పంచాయతీ బస్టాండ్ వరకు హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ధరించాలని ప్రమాదాలు గురైతే కుటుంబాలు ఇబ్బందులు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు న్యాయవాదులు రామారావు, సుధాకర్, షరీఫ్, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కమ్మగిరిపేట వద్ద ఉన్న శివాలయం నుండి చెన్నకేశవుల ఆలయం వరకు ఉన్న లోవోల్టేజ్ విద్యుత్ సమస్యను ఎలక్ట్రికల్ అధికారులు త్రీ ఫేస్ లైన్ను సోమవారం బిగించారని టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో కావలి శాసనసభ్యుడు కావ్య క్రిష్ణారెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య తీర్చారని తెలిపారు.

షార్ట్ సర్క్యూట్తో రూ.2లక్షల ఆస్తినష్టం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని బేస్త పేటలో నివసిస్తున్న ఆలీ అనే వ్యక్తి ఇంటిలో ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో ఇంటిలోని ఎలక్ట్రానిక్ పరికరాలైన టీవీ, వాషింగ్ మిషన్, మిక్సీ, ఫ్రిజ్, తదితర పరికరాలు దగ్ధమయ్యాయి. నిద్రిస్తున్న వేళ ఆ మంటలు పొగలు వ్యాపించడంతో ఇంటిలోని వారు భయభ్రాంతులకు గురై వెలుపలకు పరుగెత్తారు. విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని విద్యుత్ కనెక్షన్ తొలగించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇంటిలోని వస్తువులు సుమారు రూ.రెండు లక్షలు వరకు ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి ఆర్థిక సాయం చేయాలని వారు కోరారు.

పలుచోట్ల వైఎస్ఆర్కు నివాళులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి తాను చేసిన మంచి పనులు, సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆరాధ్యుడయ్యారని, ఆయన మరణించి 15యేళ్లు అయినా నేటికీ ఆయన మరువలేకున్నారంటే ఆయన పరిపాలన గురించి గొప్పగా చెప్పుకోవచ్చని మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి మేకపాటి విక్రమ్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ పూలమాలను ఆయన విగ్రహానికి వేశారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని బ్రాహ్మణపల్లి, మర్రిపాడులో వైఎస్ఆర్ విగ్రహాలకు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దివంగత మంత్రి గౌతమ్రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, షేక్.మౌలాలి, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగంలో మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. సంగం చెక్పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ రమణమ్మ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం కావలి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దగదర్తి మండల పార్టీ అధ్యక్షులు తొట్టెంపూడి రమణయ్య, మండల పార్టీ అధ్యక్షులు కంచి వెంకటేశ్వర్లు, కావలి నియోజకవర్గ నాయకులు టి.రవీంద్రబాబు, గురవయ్య, తడిపర్తి బాలు, లాలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : 60యేళ్ల చరిత్రలో గెలిచినవారు ఓడిన వారిని కొట్టడం అనే సంస్కృతిని చూడలేదని సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ట్యాంక్ బండ్ సమీపంలో దివంగత మహానేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ విగ్రహాని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్, గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దిన్, వైసిపి నాయకులు గడియాల్చి ఎస్థాని, అక్కుల్ రెడ్డి, మూలే వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని వైసిపి మండల అధ్యక్షుడు మద్దిపోయిన వీరరఘు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను సోమవారం బోగోలు బజార్ కూడలి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు మేకల సుజాత, మద్దిబోయిన పద్మమ్మ, పి అనిత, సీనియర్ నాయకులు పత్రి అంకుల్ అయ్య, రమణయ్య, మేకల శ్రీను, ఏకే సుందర్ రాజ్, నాయబ్ రసూల్, తోటపల్లి సాగర్, కుందుర్తి శ్రీనివాసులు, రాయి వినోద్ యాదవ్, సురేష్ గౌడ్, ఉదయ్, నవాజ్, నాయకులు పాల్గొన్నారు.

ఏజెంట్ల కృషితోనే 'ఎల్ఐసి'కి ఉన్నతస్థాయి

యూనియన్ వారోత్సవాలు ముగింపు వేడుకల్లో సిఐటియు నాయకులు

మాట్లాడుతున్న జి వి శివప్రసాద్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఏజెంట్ మిత్రుల విశేష భాగస్వామ్యం వల్లే ఎల్ఐసి దేశంలోని అత్యున్నత స్థానంలో ఉంటుందని సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ అన్నారు. సోమవారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ యూనిట్ (ఎల్ఐసి) ఆధ్వర్యంలో యూనియన్ వారోత్సవాలు పట్టణంలోని బీమా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు, యుటిఎఫ్, జెవివి, స్వచ్ఛంద సేవాసంస్థల నుండి పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎల్ఐసిని ప్రయివేట్పరం కాకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ఇన్సూరెన్స్ వాళ్ళ కలిగే లాభాలను తెలియజేయాలని సూచించారు. భావిభారత పౌరులుగా ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్పరం కాకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ఎస్ఎ రైటింగ్ స్కూల్ పిల్లల కాంపిటీషన్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంటా లక్ష్మీపతి, డేవిడ్ రాజు, సాదిక్ హుస్సేన్, హరికృష్ణ, గంగాధర్, మోహన్ రావు, ఖాదర్ బాషా, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం.మెహర్ కుమార్, ఎబిఎన్ శివకుమార్, యూనియన్ అధ్యక్షులు ఎస్.ప్రవీణ, బ్రాంచ్ కార్యదర్శి శ్యాం ప్రభాకర్, యూనియన్ జాయింట్ సెక్రెటరీ టి.రమేష్, పి.సీనయ్య, రమాదేవి, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టిసి డిఎం

ప్రజాశక్తి-కావలి

మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నెంబర్కు ఫోన్ చేసి తెలపాలని, వీలైనన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. గత "డయల్ యువర్ డిఎం" కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటినీ పరిష్కరించామని ఆయన వివరించారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పొట్టకొట్టొద్దని బోగోలు సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రతపై బోగోలు మండల సిపిఎం నాయకులు సోమవారం స్పందన సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ 2004లో ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ, వామపక్ష పార్టీలు కలిసి పార్లమెంట్లో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాయని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారిన పథకాన్ని కొనసాగిస్తున్నారని, పేదల కోసం ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి హామీ కూలీలకు పని లేదని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా సిబ్బందిని కొనసాగించాలని, రాజకీయ జోక్యం జరిగితే వారి కుటుంబాలు అనాథలు అవుతాయని వారిని తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్.కె.బాదుల్లా, సిపిఎం మండల వ్యవసాయ నాయకులు భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, కార్యదర్శి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు ప్రారంభించాలని వినతులు

కోవూరులో వినతిపత్రం అందజేస్తున్న వెంకమరాజు

ప్రజాశక్తి-కోవూరు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను అన్ని గ్రామాలలో వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీఓను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ రాజకీయ కారణాలతో గ్రామాలలో ఉపాధి పనులు ఆపొద్దని తెలిపారు. ఇప్పటి వరకు చేసిన ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బుచ్చి మండల కార్యదర్శి తంబి రమణయ్య, సిపిఎం నాయకులు ఎస్.కె జానీ బాషా, పోతంశెట్టి శ్రీనివాసులు, మద్దిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, పని చేసిన కూలీలకు డబ్బులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి అన్వర్బాషా మాట్లాడారు. కార్యక్రమంలో వ్యకాసం మండల అధ్యక్షుడు కమతం వెంకటేశ్వర్లు, ఖాసీం,మీరా, గౌస్బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో పొట్టేపాలెం గ్రామంతో పాటు అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలని, కూలీల బకాయిలు విడుదల చేయాలని, ఆసంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ మండలం ఎంపీడీఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ముత్యాల నాగయ్య, రైతు సంఘం కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పాదర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయుల సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వాలు చేర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 117ను రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రాష్ట్రం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పోరాడుతున్న అత్యధిక ఉపాధ్యాయుల సభ్యత్వం కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అన్నారు. కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్కె సాదిక్, సీనియర్ నాయకులు ఎస్డి.వలీ అహ్మద్, కిష్టయ్య, కర్పూరం వెంకటేశ్వర్లు, మహేష్, పెంచలయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక పాలసీ అమలు అభినందనీయం

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం పేర్కొన్నారు. ఎపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపే అమలులోకి తెచ్చారన్నారు. ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జిఒ నెంబర్ 43 విడుదల చేయడం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగు దేశం విధానమన్నారు. పారదర్శకత, ముందుచూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని, ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50వేల కోట్లకు పైగా కొల్లగొట్టారన్నారు. వైసిపి నేతలే స్వయంగా ఇసుకాసురుల అవతారం ఎత్తి దోచుకున్నారన్నారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ.3లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్అండ్కో మింగేశారన్నారు. జగన్ బినామీ సంస్థ జెపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించి ప్రజాధనాన్ని ధారదత్తం చేశారన్నారు. వైసిపి నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో చేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. జిల్లాల స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఒలు, మైనింగ్ అధికారులు దానిని పర్యవేక్షిస్తారని ఎంఎల్ఎ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ప్రజలు హర్షిస్తున్నారన్నారు. పేదల అభ్యున్నతికి చంద్రబాబు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.



మంత్రితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

మంత్రి 'నిమ్మల'ను కలిసిన ఎంఎల్ఎ కావ్య క్రిష్ణా రెడ్డి

ప్రజాశక్తి-కావలి

జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గంలో నీటి వనరులు, తదితర విషయాలపై ఎంఎల్ఎ, మంత్రితో చర్చించారు. కావలి అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి "బీద రవిచంద్ర", గుంటుపల్లి రాజ్కుమార్ చౌదరి పాల్గొన్నారు.

ఉచిత ఇసుక ప్రారంభంపై హర్షం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గత ప్రభుత్వం ఇసుక పాలసీ రద్దు చేసి నూతన విధానానికి జిఒ నెంబర్ 43 విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఇసుకను కొల్లగొట్టి కోట్లు గడించిన జగన్రెడ్డి అని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాటంటే మాటేనని ఆయన మాట శిలాశాసనం అని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెల తిరగకముందే నెరవేరుస్తున్నారని ఆయన తెలిపారు. నూతన విధానంలో ఇసుకను తిరిగి అమ్మిన ఇతర రాష్ట్రాలకు తరలించిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటివరకు కుదేలైన భవన నిర్మాణ రంగం ఇకపై పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఎంఎల్ఎ కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

'ఉపాధి' కూలీలకు రూ.300 ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు రూ.300 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కావలి మండల పరిషత్ కార్యాలంలో ఎం.పి.డి.ఒ. శ్రీధర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ కావలి మండలంలో ఉపాధి హామీ పథకం సమస్యలతో సతమతమవుతుందన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం సరిగా జరగడం లేదన్నారు. రాజకీయ కారణాలతో గ్రామాలలో ఆపారని తమకు తెలిసిందని తెలిపారు. రాజకీయ కారణాలు పక్కన పెట్టి, ఉపాధి పనులు అన్ని గ్రామాలలో కల్పించాలని కోరారు. పే స్లిప్పులు ఇవ్వాలని, ఆటో ఛార్జీలు, మంచినీళ్లకు డబ్బులు ఇవ్వాలని కోరారు. గత 2 నెలలుగా ఇవ్వని జీతాలను వెంటనే ఇప్పించాలని కోరారు. సంవత్సరానికి 200 రోజులు పనికల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పేముల సీతా రామయ్య, ఎం.రాధాకృష్ణ పాల్గొన్నారు.

దొమ్మరపాలెంలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్ 135 దొమ్మర పాళెం, సాయిబాబా మందిరం వద్ద డ్రెయినేజీ కాలువ పూడిక తీత పనులు జరుగుతున్నాయి. పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ ఇన్ఛార్జి నాటకరాణి వెంకట్, క్లస్టర్ ఇన్ఛార్జీలు మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పక్కెళమ్మ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-కోవూరు : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో గ్రామదేవత శ్రీపక్కెళమ్మ దేవస్థానంలో అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం గుర్తుతెలియని దుండగులు నాపరాయితో ఆలయం తలుపులు పగలగొట్టి దోపిడీకి పాల్పడ్డారు. సుమారు రూ. లక్ష విలువైన వెండి కిరీటం, వెండి చెవులు, మంగళ సూత్రాలు, తీర్థం ఇచ్చే గిన్నెను ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న కోవూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు



సర్టిఫికెట్లు అందజేస్తున్న మారినేని రామకృష్ణ

మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ నిత్యం గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్తుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా గ్రామస్తుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి తనదైన శైలిలో పరిష్కారం చూపుతూ గ్రామస్తుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అవసరాల మేరకు వారి సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడమే కాకుండా నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో అనేక ప్రజా సమస్యలను గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పరిష్కరించారు. ముఖ్యంగా ప్రభుత్వ మంచినీటి శుద్ధి కేంద్రం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మరమ్మతులకు గురైతే తనదైన శైలిలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులు చేయించి గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చారు. అంతేకాకుండా సచివాలయంలో వాష్ రూమ్లో నీటి సౌకర్యం లేక వచ్చిన ప్రజలు అధికారులు ఇబ్బందులను గ్రహించి ఉన్నత అధికారులు దృష్టికి సైతం తీసుకువెళ్లి నీటి సౌకర్యం అందేవిధంగా కృషి చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందకపోయినా తన దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే అటు ప్రతిపక్షంలోనూ ఇటు స్వపక్షంలోనూ ప్రజలకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. గ్రామ ప్రజలు, కార్యా లయాలు చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నవారు ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన అవసర మైన సర్టిఫికెట్లు, రెవెన్యూ సమస్యలు, ఉపాధి సమస్యలు, తదితర సేవలు నేరుగా పరిష్కారం చూపుతున్నారు.

కాలుష్య నివారణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుతం పలురకాల కర్మాగారాల నుంచి వచ్చే విషవాయువుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటె స్వచ్ఛమైన గాలి పీల్చాలంటే మొక్కల పెంపకం చాలా అవసరమని డ్వామా పిడి బి శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉపాధి హామీ పథకంలో బాగంగా మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సమావేశంలో కావలి, దగదర్తి, బోగోలు, అల్లూరు, కొవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, బుచిరేడ్డిపాలెం కి సంబంధించిన ఉపాదిహామిపధకం సిబ్బంది, ఎపిడి మృదుల, క్వాలిటీ కంట్రోల్ ఈ ఈ వేణుగోపాల్ తదితరులున్నారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE CUM M. A. C.T, CHITTOOR
I. A. No. 39 of 2023
M.V.O. P. No.252 of 2019
Between;
M/s National Insurance Co. Ltd
Rep. by its Branch Manager, Chittoor ...Petitioner/R2
And;
V. Kuppaiah and others ..Respondents
NOTICE TO RESPONDENT NO.2
P. Vijaya Sekhar Reddy
S/o P. Balakrishna Reddy
D.No.1-3, Narikellapalli Village
and Post,Muthukur Mandal,
P.S.R Nellore District, A. P
Sir,
Please take notice that the above case is posted to 07.08.2024, for your notice and appearance at 10.30 am, before the above said court. You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
Sd. S.VIJAYA BHASKAR RAO
Advocate for Petitioner /R2
Place:Chittoor , Date:07-07-2024

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE CUM M. A. C.T, CHITTOOR
I. A. No. 40 of 2023
M.V.O. P. No.252 of 2019
Between;
M/s National Insurance Co. Ltd
Rep. by its Branch Manager, Chittoor ...Petitioner/R2
And;
V. Kuppaiah and others ..Respondents
NOTICE TO RESPONDENT NO.2
P. Vijaya Sekhar Reddy
S/o P. Balakrishna Reddy
D.No.1-3, Narikellapalli Village
and Post,Muthukur Mandal,
P.S.R Nellore District, A. P
Sir,
Please take notice that the above case is posted to 07.08.2024, for your notice and appearance at 10.30 am, before the above said court. You may appear either in person or through an advocate and file your objections if any, failing which the matter will be decided ex-parte.
Sd. S.VIJAYA BHASKAR RAO
Advocate for Petitioner /R2
Place:Chittoor , Date:07-07-2024

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. NO 368 / 23
కెనరా బ్యాంక్, మొగిలిచర్ల బ్రాంచ్
R/by బ్రాంచ్ మేనేజర్, మొగిలిచర్ల - వాది
V/s
మామిళ్ళపల్లి చినమాలకొండయ్య వగైరా - ప్రతివాదులు
నోటీసు
To,
మామిళ్ళపల్లి చినమాలకొండయ్య S/O చెన్నయ్య
మొగిలిచర్ల, (V) (P.O) లింగసముద్రం మండలం,
ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా.
పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం కందుకూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తే18-07-2024దిన వాయిదా వేసి యున్నందున, ఆరోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున మీపై ఉన్న కేసు తీర్మానించబడును.
ఇట్లు,
బందారు లక్ష్మీనారాయణ, బెజవాడ కృష్ణయ్య చౌదరి
వాది తరపు అడ్వకేట్స్, కందుకూరు,
ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా.